


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం | 27 జూన్ 2025 | పేజీలు 8








యువత మత్తుకు బానిసలుకావొద్దని పిలుపు

డ్రగ్స్ రహిత ప్రకాశం జిల్లే మనందరి లక్ష్యం

ఒంగోలులో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ భారీ ర్యాలీ

డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్లకార్డులతో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఎస్పీ దామోదర్

# మీ చేతుల్లోనే బంగారు జీవితం

ఒంగోలు, మేజర్‌న్యూస్: యువత మాదకద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దని, డ్రగ్స్ రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యే దామచర్ల

మిగతా 3లో

## మాదకద్రవ్యాలు లేని
# రాష్ట్రం మన లక్ష్యం

సరదాగా మొదలై వ్యసనంగా మారుతుందని ఆవేదన

డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందని, డ్రగ్స్ వల్ల ఆ కుటుంబమే కాదు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని, మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. నేడు యువత ఎక్కువగా డ్రగ్స్, గంజాయికి బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలై వ్యసనాంగా మారుతుందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై పటిష్ట చర్యలు ద్వారా 'గంజాయి ఆంధ్రప్రదేశ్' అనే మచ్చను తొలగించి, మళ్ళీ 'అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కృషి ప్రారంభించిందన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పరివేక్షిస్తోందని చెప్పారు.

**గంజాయిప్రదేశ్‌గా మార్చిన జగన్‌రెడ్డి పాలన**

అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా

మిగతా 3లో


## లోకేష్‌తో ఐటి రంగానికి
# మరింత జోష్

విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం

కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్లానింగ్‌తో ఐటీ కంపెనీలు వైజాగ్‌కు క్యూ కడుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఇటీవల డాక్టర్ లక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు సొంత నిధులతో దర్శి, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

మిగతా 3లో








# మత్తు వదిలితేనే ఉజ్వల భవిష్యత్తు

'నషా ముక్త్ భారత్' నేపథ్యంలో బాపట్లలో భారీ ర్యాలీ

ప్రారంభించిన ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ జె.వెంకట మురళి

సూర్యప్రతినిధి, బాపట్ల

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'నషా ముక్త్ భారత్' గురువారం బాపట్లలో జరిగింది. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు, వివిధ శాఖల సమన్వయంతో బాపట్ల పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలను వినియోగించరాదంటూ ర్యాలీలో పాల్గొన్న యువత ప్లకార్డులు చేతబూని పెద్ద పెట్టున నినదించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని కలెక్టర్ జె.వెంకటమురళి

మిగతా 3లో

## రైతు సేవా కేంద్రంలో వరి విత్తనాలు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లోని రైతు సేవా కేంద్రంలో గురువారం మాజీ మంత్రి, వేమూరి శాసనసభ్యులు నక్క ఆనందబాబు రైతులకు సబ్సిపై వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ కొల్లూరు మండలానికి వరి రకం బి పి టి-5204 విత్తన రకం240 క్వింటాళ్ల విత్తనాలు రైతు సేవ కేంద్రలు ద్వారా రైతులకు అందించటానికి సిద్ధంగా ఉన్నాయి అని తెలియజేశారు.ఒక కేజీ వరి విత్తనం పూర్తి ఖరీదు 43 రూపాయలు గాను 5 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని తెలియజేసినారు. సబ్సిడీ పోను రైతు ఒక కేజీకి 38 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు.వరి పండించే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం ప్రభాకర్ రావు, బి ఎస్ వంశీ, మండల వ్యవసాయ శాఖ అధికారి వి నరేంద్రబాబు,, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం జారీ చేసిన పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కవచం లాంటి దుస్తులు, బూట్లు, మాస్కు, టోపీ, నాలుగు రకాలైన కిట్లును నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకుని చెత్తను సేకరించి సమయంలో వారికి చిన్న చిన్న సమస్యలు తలెత్తకుండా ఈ కిట్లు పంపిణీ చేయటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు ,కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్స వం సందర్భంగా మండలంలోని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ ఎస్సైలు షేక్ మస్తాన్ షరీఫ్,పి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో చాకిచర్ల,పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదా ర్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు,ఎవరైనా మత్తు పదా ర్థాలు సేవిస్తున్న అక్రమంగా రవాణా చేస్తున్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి తెలియజేయాలని వారు తెలిపారు.అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రధానోపా ధ్యా యులు సుధాకర్,సలీంభాష,పిఈటి జీవన్,సెక్రటరీ భాస్కరరావు, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నా రు.







# మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం: డీఎస్పీ

రేపల్లె, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలు జీవి తాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబా లను చిన్నాభిన్నం చేస్తాయని డిఎస్పి ఆవుల శ్రీనివా సరావు అన్నారు. గురువారం మాదకద్రవ్యాలపై పట్టణ సీఐ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో స్థానిక ఏబీఆర్ కళాశాల వద్ద నుంచి రింగ్ రోడ్ వరకు వివిధ పాఠశాలల విద్యార్థులు పోలీసు సిబ్బంది వివిధ శాఖల సిబ్బందితో చేపట్టిన మాదకద్రవ్యాల పై అవగాహన ర్యాలీలో పాల్గొని డీఎస్పీ మాట్లాడు తూ ప్రతి ఒక్కరు తమ కుటుంబాలను ఉన్నత స్థితి లో ఉంచుకునే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసు కోవాలని గ్రామాలలో పట్టణాలలో మత్తు పదా ర్థాలకు బానిసలై కుటుంబాలను దూరం చేసుకున్న వ్యక్తులను ఎంతోమందిని చూస్తున్నామని అలాంటి వాటికి తావివ్వకుండా మంచి ఆరోగ్యం మంచి జీవి తం మంచి కుటుంబం కోసం మత్తు పదార్థాలకు దూరం ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఆదర్శవంతమైన పౌరులుగా జీవించాలని ఆయన కోరారు. ఆర్డిఓ రామలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే మత్తు పదార్థాలపై అవగాహన కలిగి తమ నివాస ప్రాంతాలలో వాటికి బానిసలైన వారికి అవగాహన కల్పించే విధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని కోరారు. విద్యార్థి దశ నుంచే సమాజంలో జరుగుతున్న విషయాలపై అవ గాహన కలిగి తమ జీవితాలను ఉన్నత మార్గంలో నడిపించుకోవడానికి విద్యార్థి దశ నుంచే ప్రణాళి కలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్, బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు పోలీసు సిబ్బంది వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విషయిక సామగ్రి వితరణ





అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రొటేరియన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సౌజన్యంతో, తిమ్మాయ పాలెం ఆది ఆంధ్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ. 7,500/- విలువ చేసే విద్యా విషయిక సామాగ్రిని వితరణ కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ బూదాటి సుధాకరరావు మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి సేవా దృక్పథంతో ఎల్లప్పు డూ ముందుంటారు. పాఠశాలలకు అవస రమైన సహాయాన్ని వారు ఎంతో ఉదారంగా అందించటం అభినందనీయం అని తెలిపారు. దాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లా డుతూ పిల్లలు మంచి విద్యా నైపుణ్యా లతో, క్రమశిక్షణతో, ఆటపాటలతో బాగుపడా లన్నదే నా ఆకాంక్ష అని, వారు భవిష్యత్తులో సమాజా నికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు కావాలని పేర్కొన్నారు. రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల చదువులకు ఉపకరి స్తాయి. పిల్లలు చదువుల్లో మెరుగులు దిద్దుకొని తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. లక్ష్మీకుమారి, రోట రీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాక రరావు, కోశాధికారి మలాది శ్రీనివాసరావు, ఉపాధ్యా యులు ఎం.వి. రమణారెడ్డి, మల్లిక, బి. పద్మ, వై. సుధారాణి, పువ్వాడ రామకోటే శ్వరరావు, పాపారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఎంఈఓ సుధాకరరావు నీ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మరియు రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.



## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి


నిజాంపట్నం, మేజర్‌న్యూస్: డ్రగ్స్ రహిత సమాజం కొరకు మనమంతా కృషి చేయాలని కొత్తపాలెం, నక్షత్ర నగర్, పంచాయత కార్యదర్శి సుధాకర్ తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మత్తు పదార్థాల రహిత సమాజం కొరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలతో కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం రెండు గ్రామపంచాయతీలలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతి గిద్దలూరు స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఉన్న సాయి టెక్నో వొకేషనల్ ఎడ్యుకేషన్ విద్యాసంస్థలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక బృందం ఛత్రపతి సాహు మహారాజ్ కు ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ సాహూ మహారాజ్ ఆయన ఆస్థానంలో మొదటగా రిజర్వేషన్లు ప్రవేశపె ట్టారు. తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ల కోసం ఎంతో శ్రమించారు. సాహు మహారాజ్ మరాఠాల భొంసలే రాజ వంశానికి చెందిన ఒక యాదవ రాజు భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజు( 1900-1922) ఒకేషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పూలే చరిత్రను అలాగే సావిత్రిబాయి పూలే చరిత్రను తెలియజేశారు. పూలే జయంతిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అధికార సెలవు దినంగా ప్రకటిం చాలని కోటయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. సాయి ఒకేషనల్ కోర్సు విద్యాసంస్థ కరస్పెండెంట్ అయిన రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెడ్ క్రాస్ ఉత్తమ సేవలు అవార్డులు అందుకున్న అధికారులు





రేపల్లె, మేజర్‌న్యూస్: రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను మం డల తాసిల్దార్ మోర్ల శ్రీని వాసరావు మున్సిపల్ కమి షనర్ కే సాంబశివరావులు గురువారం కలెక్టర్ వెంకట మురళీకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడు తూ సమాజంలో సేవ చేయడానికి అన్ని వేళలో ముందు ంటామన్నారు. సమాజంలో ఎలాంటి సంఘటన జరిగిన ముందుండి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ రెడ్ క్రాస్ సొసైటీ అని వారు తెలిపారు. ఈ సందర్భంగా సేవా అవార్డున అందుకున్న అధికారులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ వివిధ శాఖల సిబ్బంది ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నగదు జమ చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల సమస్యలు పట్టించు కోవడం లేదని పెండింగ్ డి ఏ బకాయిల గురించి గాని పి ఆర్ సి గురించి గాని కేబినెట్ లో ప్రస్తావించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు తీవ్రఅసంతృప్తి తో ఉన్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో లోమాట ఇచ్చి నేడు నెరవేర్చ డం లేదు. 2022 మే నెల అనగా మూడు సంవత్సరాల నుండి ఎర్నెడ్ లీవ్ నగదు నేటికీ జమ కాలేదు. సంవత్సరం క్రిందట పదవి విరమణ చేసిన ఉపాధ్యా యులకు సరెండర్ లీవ్, జి. ఐ. ఎస్, పి. ఎఫ్ కమిటేషన్ తదితర పెండింగ్ బకాయిలు నగదు జమకాలేదు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నగదు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అలాగే పి. ఆర్.సి వెంటనే అమలు చేయాలని డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని ఏ పి టీ ఎఫ్ మాజీఉపాధ్యక్షులు వై. శ్రీనివాసులు, జిల్లా అదనపు కార్యదర్శి ఎస్. హెచ్. కబీర్, జిల్లా ఉపాధ్యక్షులు టీ. పాండు రంగస్వామి, జిల్లా కార్యదర్శిజి పాండు, జిల్లా అకడమిక్ సభ్యులు డి. వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండలం అధ్యక్షులు బి. దేవసహాయం కొమరోలు మండలం అధ్యక్షులు డి. వి. పిచ్చయ్య, తదితరులు తెలిపారు.

## మత్తు వదిలితేనే ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా నిలపడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, వినియోగం, రవాణా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మించే బాధ్యత పోలీసులపై ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంచి సమాజ నిర్మాణం కొరకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అందరిని సమీకరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఐదు వేల మందికి పైగా విద్యార్థులు, యువత, ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు లేని రాష్ట్రం మన లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** ఉన్న రాష్ట్రాన్ని గత వైసీపీ పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఎమ్మెల్యే ఏలూరి ధ్వజమెత్తారు. గంజాయి సరఫరాకు రాష్ట్రాన్ని దేశానికే రాజధానిగా వైసీపీ పాలకులు నిలిపారన్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాలకు బానిసలై గత ఐదేళ్ల పాలనలో 1,745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు, కాలేజీలు, ట్యూషన్ బడ్డీలు ప్రదేశాలు మత్తు పదార్థాల కేంద్రాలుగా మారిపోయాయని ఆరోపించారు. విద్యాసంస్థల పరిధిలోనే గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు ఎన్నో వెలుగులోకి వచ్చాయన్నారు. తన పాలనలో రాష్ట్రాన్ని గంజాయి అడ్డగా మార్చి, యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడిన జగన్మోహన్ రెడ్డి, తెనాలిలో గంజాయి బానిసలుగా మారి పోలీసులపై దాడికి పాల్పడ్డ వారిని పరామర్శించి మరింత నీచమైన రాజకీయ సంస్కృతికి దారితీశాడని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు.







# లోకేష్‌తో ఐటి రంగానికి మరింత జోష్

తీసుకున్న వారికి గురువారం కురిచేడు రోడ్డులోని అభిరామ్ ఫంక్షన్ హాలులో 40 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు సిర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మి ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఐటీ సంస్థలు ఒక్కొక్కటిగా విశాఖకు క్యూ కడుతున్నాయన్నారు. ఇప్పటికే టిసిఎస్ పనులు ప్రారంభించిందని కాంగ్ని జెంట్ ఐటీ సంస్థ క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చిన మధు, మహిళ నాయకురాలు శోభారాణి, అనూషలు పాల్గొన్నారు.

**కూటమితో దర్శిలో అభివృద్ధి పరుగులు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దరిశి అభివృద్ధి ముందుకు సాగుతుందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలోని మూడో వార్డులో ఎస్సీ కాలనీలో 16.5 లక్షల వ్యయంతో డ్రైన్లు, రోడ్లను, మంచినీటి కుళాయిలను, హైమాస్ లైట్లను గురువారం ఆమె ప్రారంభించారు. గత ఎన్నికల్లో జగన్ ప్రవర్తన నచ్చక, ఐదేళ్లు రాష్ట్రంలో అతను సృష్టించిన విధ్వంసం నచ్చక ఆయన తల్లి విజయలక్ష్మి జగన్‌కు ఓటు వేయకుండా విదేశాలకు వెళ్లిందని, దీన్నిబట్టి అతని ప్రవర్తన అర్థమవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నగరపాలకంగా ఉన్న దర్శిని మున్సిపాలిటీగా మార్చుకోగలిగామన్నారు. ఏడాది కూటమి పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దడం లక్ష్యంగా నా ప్రయాణం సాగుతుందని చెప్పారు. దర్శిలో పార్కు అభివృద్ధి, రోడ్లు, డ్రైన్లను సుందరంగా తీర్చిదిద్దడం పచ్చదనంతో అహ్లాదంగా తయారు చేయడమే నా ధ్యేయమన్నారు. మౌలిక సదుపాయాల కల్పన తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమిషనర్వై మహేష్, ఎ. ఈ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ ఇత్తడి సునీత– దీనకర్, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, క్లస్టర్ మధు, కౌన్సిలర్‌లు, బూత్ ఇంచార్జిలు, ఎస్సీ కాలనీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## 'పి-4' అమలులో మార్గదర్శిగా 'కలెక్టరమ్మ'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రత్యేక 'మార్గదర్శి'గా నిలిచారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన కుటుంబాలను తాను దత్తత తీసుకొని ఈ పథకం కింద వారికి 'మార్గదర్శి'గా ఉండాలని నిర్ణయించారు. మార్గదర్శిగా ఉండటంలోనూ, మార్గదర్శకులను గుర్తించడంలోనూ తీసుకోవలసిన చర్యలపై గురువారం ప్రకాశం భవనం నుంచి మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, మండలస్థాయి అధికారులతో ఆమె ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.







**మొదటి పేజీ తరువాయి** జనార్ధన్, బిఎన్ విజయకుమార్, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఏపి మాల సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయకుమార్, లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**యువత దూరంగా ఉండాలి: కలెక్టర్**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' ద్వారా మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# మీ చేతుల్లోనే బంగారు జీవితం

**యువతలో అవగాహన పెరగాలి: ఎమ్మెల్యే జనార్ధన్**

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన మాట్లాడుతూ డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వినియోగం వలన కలుగు దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టుటకు, నియంత్రించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో 30 మందితో ఈగల్ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**డ్రగ్స్‌తో జీవితాలు అంథకారం: ఎమ్మెల్యే బీఎన్**

సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి భవిష్యత్తు, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.

**డ్రగ్స్ విక్రయించినా, తాగినా జైలుకే: ఎస్పీ దామోదర్**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ యువత కొత్తదనం పట్ల ఆకర్షితులవుతూ ఒకసారి వాడి చూద్దామనే భావనలో ఉండి డ్రగ్స్ వినియోగం దిశగా ప్రభావితులవుతారన్నారన్నారు. ఒకసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే వారు జైలుకు వెళ్ళడం, వారికి ఉద్యోగ అవకాశాలు పొందలేక జీవితం నాశనం అయ్యే పరిస్థితి కలుగుతుందని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

**విద్యార్థులతో ప్రతిజ్ఞ**

అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండడానికి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం అనంతరం పొలిసు పరేడ్ గ్రౌండ్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఏపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. పి.విజయకుమార్, లైవ్ స్టాక్ డెవెలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే






బాపట్ల, మేజర్‌న్యూస్: 50 శాతం రాయితీ పై పశువుల దాణా అందించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి అన్నారు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు. బాపట్ల జిల్లా పశు వర్ధక శాఖ కార్యాలయంలో జిల్లా పశు వర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో జిల్లా లోని పశు పోషకులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గొర్రెలు మేకలలో ఉచిత నట్టల నివారణ, రైతులకు రాయితీపై పశువుల దాణా పంపిణీ కార్యక్రమం పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పశుపోషకులకు 50 శాతం రాయితీపై సమీకృత దాణా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేస్తున్నామని. 20 శాతం ప్రొటీన్ కలిగిన ఈ దాణాను రాష్ట్రంలో తొలిసారిగా అందిస్తున్నామని. ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గానూ విడతల వారీగా 450 కిలోల దాణాను రాయితీపై పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 50 కిలోల పరిమాణం కలిగిన దాణా సంచిని రూ.1,100కు కొని రూ.555కే పశు పోషకులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పశువర్ధక శాఖ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ జిల్లాకు 588 టన్నుల దాణా జనరల్ కేటగిరి కింద కేటాయించారని, 450. 25 టన్నుల దాణా ఎస్సీ సబ్ ప్లాన్ కింద కేటాయించాలని తెలిపారు. ఇప్పటివరకు 869.45 టన్నుల దాణా సరఫరా చేసామని అన్నారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ అధికారులు, బాపట్ల పరిసర ప్రాంత రైతులు, పశు పోషకులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు నియోజకవర్గ పరిధిలోని అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన జాస్తి బేబీ సరోజినీ,కొల్లూరు మండలం రావికంపాడు గ్రామానికి చెందిన దొడ్డపనేని రాజేంద్ర ప్రసాద్, వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన విష్ణుమొలకల సీతారావమ్మ లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స చేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు లను ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో జాస్తి బేబీ సరోజిని కి రూ 1,48,636 లు దొడ్డపనేని రాజేంద్ర ప్రసాద్ కు రూ 87,505 లువిష్ణుమొలకల సీతారావమ్మ కు రూ 55,206 లుమొత్తం రూ 2,91,347 లు మంజూరు చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు,చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట పురస్కారం అందుకున్న పోలీసురావు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున చేసిన సేవలో భాగంగా ఈ విశిష్ట పురస్కార్ అవార్డ్ పొందినట్లు పోలీసురావు తెలిపారు. బాపట్ల కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన రెడ్ క్రాస్ సే వా అవార్డ్స్ లో భాగంగా పోలీసు రావు గారికి అవా ర్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ అవా ర్డును పొందుకున్నందుగాను ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## బాపట్లకు చేరుకున్న ముత్తు సెల్వన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రాణవాయువు అందక ఎవరూ మృతి చెంద కూడదన్న లక్ష్యంతో తమిళనాడులోని కోయంబత్తూర్ కు చెందిన ముత్తు సెల్వన్ సైకిల్ పై ఆసియా దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టాడు. గురువారం బాపట్ల చేరుకున్నాడు. బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో సెల్వన్ కు తెదేపా నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెల్వన్ మాట్లాడుతూ కొవిడ్ సమయంలో ఆక్సిజన్ లేకుండా చాలామంది మృత్యువాత పడడం నన్ను తీవ్రంగా కలచివేసింది. దీంతో 2021 డిసెం బర్‌లో ఈ యాత్రను ప్రారంభించాను. ఈ క్రమంలో మన దేశంతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, మయ న్మార్ తదితర ప్రాంతాలకు వెళ్తున్నట్టు తెలిపారు. రోజుకు 50 కి.మీ. ప్రయాణిస్తున్నా. ఏకంగా 39,900 కి.మీ. నా ప్రయాణంలో 10 లక్షల మొక్కలు నాటనున్నా. ఇప్పటి వరకు 4.55 లక్షల మేర మొక్కలు నాటినట్టు చెప్పారు. అల్లం గోపీకృష్ణ, మందపాటి ఆంధ్రయ్య, భోగిరెడ్డి రమేష్ రెడ్డి కర్పూరపు రామారావు, వేమవరపు విజయ్ కుమార్ చేజర్ల సతీష్, అయినంపూడి శాలెం రాజు, అడే వంశీ, కారుమూరి అంజనేష్, గుర్రపు శాల జోషి తదితరులు అభినందనలు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: సమాజం మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు మొక్కల నాటాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. మండలంలోని తూర్పు వీరయపాలెం ప్రభుత్వ పాఠశాలలో గురువారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మొక్కలు నాటారు. చంద్రన్న – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ లక్ష్మి మొక్కలను నాటి మొక్కలు పంపిణీ చేసి ప్రతి ఇంట్లో మొక్క నాటుకొని భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన సమాజం అందించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం ద్వారా పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశు భ్రత ద్వారా మన ఆరోగ్యం మనమే పరిరక్షించుకోవచ్చని ఆమె వివరించారు. మంచి సమాజం కోసం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు నిరంతరం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే స్ఫూర్తితో మన ప్రాంతంలో మన ఇంట్లో మన గ్రామంలో ఈ చిన్న ఫంక్షన్ ఏ చిన్న కార్యక్రమం చేసుకున్న ఒక మొక్క నాటి ఆ కార్యక్రమానికి గుర్తుగా ఆ మొక్క సమాజ హితానికి దోహదపడే విధంగా పర్యావరణానికి మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి మేలు చేసే కార్యక్రమానికి ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని, మొక్కలు నాటాలని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. తూర్పు వీరాయపాలెం గ్రామం లో ప్రభుత్వ పాఠశాల లో మొక్కలు నాటి, విద్యార్థులకు, గ్రామస్తులకు మొక్కలు ను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, దర్శి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, పరిటాల సురేష్, గుర్రం బాలకృష్ణ, తూర్పు వీరయపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని వేమూరు, భట్టిప్రోలు,కొల్లూరు, అమృతలూరు,చుండూరు, మండల గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయ కురాళ్ళ ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రాజెక్టు అధికారి ఏ.లక్ష్మీదేవి తెలియజేశారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన ఏడో తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు, మండలాల వారీగా వేమూరు మండలం చావలి 3, పెరవలి 3, పెరవలపాలెం 1,జంపని 2 అంగన్వాడి కేంద్రాల్లో సహాయకురాలు, అదేవిధంగా కొల్లూరు మండలం క్రాప 1 అంగన్వాడీ కేంద్రం, కొల్లూరు ఒకటో కేంద్రం,దోనేపూడి రెండో కేంద్ర ంలో,అదేవిధంగా అమృతలూరు మండలం యడూరు 2లో,మోపర్రు 3లో, చుండూరు మండలం య డ్లపల్లి 1లో,వలివేరు1లో, తొట్టెంపూడి 2లో,భట్టిప్రోలు మం డలం భట్టిప్రోలు12లో సహాయకురాళ్ళ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విద్యార్హతతో కూడిన దరఖాస్తులను జూలై 7వ తేదీ లోపు ప్రాజెక్టు కార్యాలయంలో స్వయంగా అందిం చాలని ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీదేవి తెలియజేశారు.

## తహసీల్దార్ సింగారావుకు ప్రతిభ పురస్కారం

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండల తహసిల్దార్ పి సింగారావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. బుధవారం బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున జె. పంగులూరు మండల తహశీల్దార్ పోపూరి శింగా రావు ఉత్తమ పనితీరు కనబరచినందుకు గాను , బాపట్ల జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రతిభ ప్రశంసాపత్రం అందుకున్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వం కోసం ఒక్కొక్కరు 1100 రూపాయలు చొప్పున 70,400 రూపాయలను మేరా సభ్యత్వ నమోదు చేయించి నందుకు కలెక్టర్ జే వెంకట మురళి తాసిల్దార్ సింగారావు ను ప్రశంసించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదుకు అడిగిన వెంటనే స్పందించి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ అప్రిసియేషన్ అవార్డ్స్ ప్రధానం





సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను విస్తరింప చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివన్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వల నమోదుతో రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు అందుకోవటం గర్వంగా ఉందన్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదు లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం నిలిచా మన్నారు. కృష్ణానది వరదల సమయంలో వరద బాధిత లకు రెడ్ క్రాస్ బృందం అందించిన సేవలు భేష్ అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు ఎంతో సహాయంగా ఉన్నయన్నారు. ప్రపంచం లో రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థ అని అన్నారు. విపత్తులు,అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యం, సంరక్షణలో రెడ్ క్రాస్ ముందు ఉంటుందని ఆయన అన్నారు. సభ్య త్వల నమోదు లో ముఖ్య పాత్ర పోషించిన అధికారులకు జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ , అవార్డులను ప్రధానం చేశారు.ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షు డు నారాయణ బట్టు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పదవులు పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన మార్కాపురం పట్టణ, మండలాల సర్వసభ్య సమావేశం మార్కాపురం పట్టణంలోని ఎస్వీ కేపీ కాలేజ్ ఎదురుగా ఉన్న వక్కలగడ్డ మల్లికార్జున అపార్ట్మెంట్స్‌లో జరిగింది. సాయంత్రం తర్లుపాడు మండల సర్వసభ్య సమావేశం ఇదే ప్రదేశంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశీలకులు కనుమూరి బాజీ చౌదరి విచ్చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన వారు చిత్తశుద్ధితో పార్టీకి సేవ అందించాలని ఏవైనా చిన్న ఒడిదుడుకులు ఉన్నా పార్టీకి అందరూ ఐకమత్యంతో సేవలందించాలని సూచించారు. వైసిపి వారు అప్పుడే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని ఇప్పటికే అన్నమాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెంక్షన్లో ఒకసారిగా మూడు వేల నుంచి 4 వేలకు పెంచామని, కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల 11 అమలు చేశామని, ఈ మధ్యనే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ 13వేల రూపాయలు ప్రతి సంవత్సరం అందజేస్తున్నామని దీంతో గ్రామాల్లో వార్డుల్లో మహిళలు తమ హర్షతిరేకం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, త్వరలో రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు వారి ఎకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని తెలుగుదేశం ప్రభుత్వం గాడిలో పెడుతుందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు వేస్తున్నామని, మార్కాపురం నియోజకవర్గంలోని గ్రామాలకు రూ.390కోట్లతో ఇంటింటికి త్రాగునీరు అందించబోతున్నామని, మార్కాపురం మున్సిపాలిటీ పొదిలి మున్సిపాలిటీలకు రూ.200కోట్లతో ఇంటింటికి పైప్ లైన్ ద్వారా తాగునీరు అందించబోతున్నామని అన్నారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి మార్కాపురం నియోజక వర్గంలో త్రాగునీరు సాగునీరు అందిస్తామని, త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాకారం అవుతుందని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందబోతుందని అన్నారు. అనంత రం మార్కాపురం పట్టణ,మండల, తర్లపాడు మండలాల గ్రామ కమిటీలను, మండల కమిటీలను పరిశీలకులు కనుమూరు బాజీ చౌదరి పర్యవేక్షణలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మార్కాపురం పట్టణ మండల తర్లుపాడు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతుబజార్‌ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్:పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన రైతు బజార్ ను గురువారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు .రైతు బజార్‌ను జూలై మొదటి వారంలో ప్రారంభించ నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు బజార్‌లో రైతులు తాము పండించిన కూరగాయలను అమ్ముకునేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ ను తనిఖీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌లు ప్రారంభించి రూ.5లకే నాణ్యమైన ఆహారం మూడు పూటలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ఎవ్వరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో అన్నా క్యాంటీన్లు తీసుక వచ్చినట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, టీడీపి నాయకులు ఉన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థి జేఏసి అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా విద్యార్థి జెఏసి ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు సరస్వతి జూనియర్ కాలేజ్‌లో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ గంజాయి, కో కైన్, సిగరెట్ గుట్కా పొగాకు, పాన్, మత్తు పదార్థాలను ప్రభుత్వం నిషేధించాలన్నారు. డ్రగ్స్ పై పాఠ్యాంశాలలో పది మార్కుల సిలబస్‌ను అందించి, వాటికి దూరంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్, ఈస్టర్, సూర్య పాల్గొన్నారు. అనంతరం డ్రగ్స్ అవగాహన మీద పోస్టర్ రిలీజ్ చేశారు.



## డాక్టర్ వంకాయలపాటికి సాహితీలోకం ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రంథాల రచయిత, గొప్ప వ్యాఖ్యాత, విద్యావేత్త, వినయ సంపన్నుడయిన డా. వంకాయలపాటి రామకృష్ణ మరణం సాహిత్య లోకానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒంగోలులోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో కళామిత్ర మండలి జాతీయ సంస్థ, నరసం సంయుక్త నిర్వహణలో వంకాయలపాటి రామకృష్ణ నాల్గవ వర్ధంతి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. కళామిత్రమండలి జాతీయ అధ్యక్షుడు డా. నూనె అంకమ్మరావు పర్యవేక్షణలో నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడారు. వడాక్టర్ నూనె అంకమ్మరావు, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రాప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్, యం.సూర్యకుమారి, మిడసల మల్లికార్జునరావు, యు.వి.రత్నం,బీరం అరుణ, నాళం నరసమ్మ, రాయపాటి సీతమ్మ, కె.బాలకోటయ్య, గుంటూరు సత్యనారాయణ, నాగ మనోహర లోహియా తదితరులు పాల్గొని రామకృష్ణతో గల అనుబంధాన్ని స్మరించుకున్నారు. అనంతరం నిర్వాహకులు, రామకృష్ణ కుటుంబ సభ్యులు భార్య జయలక్ష్మి, కుమార్తెలు కళ్యాణి,బిందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## చిన్నారి మోక్షితరెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



పొదిలి, మేజర్ న్యూస్: గుంటూరు సిటీలో బుధవారం మాధవి గ్రూప్స్ హోటల్స్ అధినేత ఐ వెంకటేశ్వరరెడ్డి కుమారుడు మోక్షితరెడ్డి జన్మదిన వేడుకల్లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కా పురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదించారు.


# దివ్యాంగ క్రీడాకారులకు అండగా కూటమి ప్రభుత్వం

తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్




సింగరాయకొండ, మేజర్‌న్యూస్: దివ్యంగులైన పారా క్రీడాకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాల పట్ల అవగాహన కల్పించేందుకు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన"పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర" సింగరాయకొండ చేరుకున్న సందర్భంగా చైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్స్‌ను తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లడుతూ పారా స్పోర్ట్స్ దివ్యాంగ క్రీడాకారుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తూ క్రీడాకారుల విద్యార్థులను బట్టి ఎటువంటి వ్రాత పరీక్షలు లేకుండా 3% ప్రభుత్వ ఉద్యోగాలు గ్రూప్-1 గ్రూప్-2 గ్రూప్-3, డీఎస్సీ, అర్హత ఆధారంగా జీవో నెంబర్ 4ని తీసుకుని వచ్చారు. చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు వెన్నంటే ఉండి తమ కాళ్ళపై తాము నిలబడే విధంగా వారి భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తుంది కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పారా ఒలంపిక్స్ బంగారు,రజక,కాంస్య విజేతలకు 7కోట్లు,5 కోట్లు, 3కోట్లు నగదు పారా ఏషియన్ గేమ్స్ బంగారు, రజత,కాంస్య పథకాలకు 4కోట్లు, 2కోట్లు,1కోటి ఇస్తూ క్రీడాకారుల కోసం విశాఖలో 22 ఎకరాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ మంత్రి డాక్టర్.డోలా బాల వీరాంజనేయస్వామి స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. దివ్యాంగ మిత్రులందరు పారా స్పోర్ట్స్ లో చేరి మీ సత్తాను నిరూపించు కొని ఉద్యోగం గౌరవం,ఆరోగ్యంతో పాటు, తలరాతను మార్చుకునే అవకాశాన్ని మన ప్రభుత్వం కల్పించిందని అజీమ్ అన్నారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి, గుంటూరు జిల్లా సెక్రటరీ డాక్టర్.వై శ్రీనివాస్ గౌడ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి.మోహన్ జాతీయ పారా అథ్లెటిక్స్ మెడలిస్ట్ వెంకట్ ట్రైన్ కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలి



చీమకుర్తి, మేజర్ న్యూస్: కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తల్లికి వందనం పథకంతో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులందరికీ అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, గత కాలం 17 రోజులు సమ్మె హామీలకు జీవోలు ఇవ్వాలని, డిమాండ్స్‌తో జూలై9న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ భాగస్వాములు అవుతున్నారని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ,తప్పెట నరసయ్య, బి.ఏడు కొండలు, శ్రీను, ఇట్రపాలు, గోపి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల జీతాలు అందచేత

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని మేజరు పంచాయతీ అయిన ఉప్పుగుండూరు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు గత మూడు నెలలనుండి ఇవ్వక పోవడం పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాంతో గత్యంతరం లేక సమ్మెబాట పట్టారు అనంతరం పంచాయతీ కార్యాలయం ముందు సిఐటియు ఆద్వర్యంలో దర్నా చేసిన సంఘటన విదితమే దాంతో ఎట్టికేలకు దిగివచ్చిన అధికారులు గురువారం మూడునెలల వేతనాలు సర్పంచ్ దేవరకొండ జయమ్మ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, కార్యదర్శి రమణారావు, టిడిపి గ్రామ అద్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, తెలగతోటి జాన్సన్,ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, దేవరకొండ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు పలు సంక్షేమ పథకాలు



నగరం, మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళల అభ్యున్నతికి, వారి జీవన విధానంలో మార్పులు తెచ్చేందుకు నగరం మండలానికి 2,865 సంక్షేమ పథకాలు మంజూరయ్యాయని, ఆయా బ్యాంకుల ద్వారా సబ్సిడీపై లబ్దిదారులకు రుణ సదుపాయం కల్పించనున్నామని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో రామతులశమ్మ అధ్యక్షతన స్థానిక మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఆయా పంచాయితీ కార్యదర్శులు, విఓఏ, విఓ, ఏబి, సిసిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పి4 సర్వేలో ఎంపికైన లబ్దిదారుల కుటుంబాలకు మరింత జీవనోపాధి కల్పించేందుకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం శివకృష్ణ, ఆయా పంచాయితీ కార్యదర్శులు, విఓఏలు, విఓలు, ఏబిలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో యువత జీవితాలు అంధకారం




నగరం, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలకు అలవాటుపడితే యువత జీవితాలు అంధకారంగా మారతాయని, సరదా కోసం ప్రారంభించిన మాదకద్రవ్యాలు చివరికి వ్యసనంగా మారి బంగారు జీవితాలను చిదిమేస్తాయని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాదక ద్రవ్యాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మండల కేంద్రమైన నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తొలుత మాదక ద్రవ్యాలు వద్దు-ఉజ్వల భవిష్యత్ ముద్దు, డ్రగ్స్ రహిత సమాజ కల్పనకు కృషి చేద్దాం అంటూ ప్లకార్డులు చేబూని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ మందు పంపిణీ



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలో గొర్రెలు,మేకలలో సామూహిక నట్టల నివారణకు సంబంధించి మందు పంపిణీని గురువారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలో జిల్లాపశుసంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.రవి,జిల్లాషీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి ప్రారంభించారు.ఈసందర్భంగా ముందుగా జీవాలకు నట్టల నివారణ మందు వేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ నట్టల నివారణ మందును జూలై 10వతేది వరకు పంపిణీ చేయనున్నట్లు పశుపోషకులు గొర్రెలమేకల పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా జీవాలకు సంభందించి వ్యాధుల నివారణకు మందులు టీకాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉంచినట్లు జీవపోషకులు ముందస్తుగా సంప్రదించి టీకాలు వేయించాలని సంచార పశువైద్యశాలను చెన్నపునాయునిపల్లె పరిసర గ్రామాల్లో ఒకరోజు ఉంచుతామని రైతులు ఉపయోగించుకోవాలని అంతేకాకుండా సచివాలయ పశువైద్య సహాయకులను ముందుగా గొర్రెలు మేకల వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెడిఏ డాక్టర్ బి.రవి,జిల్లాషీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి,కార్యదర్శి రామకృష్ణ,ఏడిఏ డాక్టర్ రమేష్,మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్,పశువైద్య సిబ్బంది,నాయకులు,పశురైతులు పాల్గొన్నారు.



# ముందస్తు చర్యలతో అంటువ్యాధుల నివారణ



దర్శి, మేజర్‌న్యూస్. ముందస్తు చర్యలు, అవగాహనతోనే అంటూ వ్యాధులు కొంతమేర రాకుండా ఉంటాయని డాక్టర్ నాయక్ అన్నారు. చందలూరు పి. హే. చ్. సి వైద్యాధికారిడాక్టర్.నాయక్ ,మలేరియా సబ్ -యూనిట్ అధికారి, .బసవారెడ్డి ఆధ్వర్యంలో తానంచింతల,పోతవరం గ్రామాలలో "మలేరియా అంతం మనతోనే "మరల వనరులు చేకూర్చు, మరల కొత్తగా ఆలోచించు,మరల ఉత్తెజం పొందు " అనే నినాదంతో ప్రజలకు,విద్యార్థుల కు కీటక జనిత వ్యాధుల నియంత్రణ లో భాగంగా ర్యాలీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిట్ అధికారి మాట్లాడుతూ ప్రజలు అంటువ్యాధులు,జ్వరాలు పట్ల అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.దోమలు పుట్టకుండా, కుట్టకుండా,దోమ కాటుకు గురి అయితే వెంటనే మందులు తీసుకోవాలని.ఇంట్లోను,బయట,పరిసర ప్రాంతాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని,మంచి నీరు నిల్వ ఉన్న పాత్ర లపై మూతలు ఉంచాలని,ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలని,ఇంటి ఆవరణలో బంతి, తులసి,లావేండర్, పుదీనా, రోజమేరీ, మొక్కలను పెంచితే, వాటినుండి వచ్చే ఘా టై న వాసనకు దోమలు ఇంటిలో నికి రావని చెప్పటం జరిగింది.ఇంటి ఆవరణలో పగిలిన సీసాలు,కొబ్బరి బొం డాలు,పాత టైర్లు,టీ కప్పులు,వాడని,పాత వస్తువులు తొలగించడం వలన దోమలు నివారణ చేయవచ్చు.దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడి,మలేరియాకు ముగింపు మన చేతుల్లోనే ఉందని,మలేరియా రహిత సమాజం మనందరి బాధ్యత అని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేయిం చారు. ఆరోగ్య వంతమైన, సురక్షిత మైన సమాజం మన ధ్యేయం అని చెప్పారు. కార్యక్రమం లో డాక్టర్ నాయక్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ బసవారెడ్డి,స్కూల్ హెడ్ మాస్టర్,యం. ఎల్. హెచ్. పి లు,ఎ. ఎన్. యంలు ఆశాలువిద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, ఆయాల పోస్టులకు దరఖాస్తులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఐ.సి.డి. యస్.ప్రాజెక్ట్ రేపల్లె పరిధిలో ఖాళీలుగా ఉన్న అంగన్వాడి కార్యకర్త ఆయాల పోస్టుల భర్తీ కొరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని సిడిపిఓ సుచిత్ర అన్నారు. అంగన్వాడి కార్యకర్త ఖాళీలు-1 అంగన్వాడి ఆయా ఖాళీలు-5 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానించడం అయినది అన్నారు. అంగన్వాడి కార్యకర్త ఖాళీ పోస్టు ఐదవ వార్డు ఎస్టి అంగన్వాడి సెంటర్ కోడ్ నెం. 0720168, రేపల్లె మున్సిపాలిటీ రోస్టర్ పాయింట్ (జనరల్) అంగన్వాడి ఆయా ఖాళీ పోస్టుల వివరములు శొంటి వారి వీధి అంగన్వాడి సెంటర్, కోడ్ నెం. 0720148, రేపల్లె మున్సిపాలిటీ రోస్టర్ పాయింట్ (జనరల్). జె.యల్.బి.కాలేజీ రోడ్ అంగన్వాడి సెంటర్ కోడ్ నెం. 0720005 బేతపూడి పంచాయతి రేపల్లె మండలం రోస్టర్ పాయింట్ (జనరల్) పిరాట్లంక-1 అంగన్వాడి సెంటర్ కోడ్ నెం. 0720048 పిరాట్లంక పంచాయతి రేపల్లె మండలం రోస్టర్ పాయింట్ (జనరల్). పెద్దవరం యస్.సి అంగన్వాడి సెంటర్, కోడ్ నెం. 0714168 పెద్దవరం పంచాయతి నగరం మండలం రోస్టర్ పాయింట్ (ఎస్.సి) సిరిపూడి-1 అంగన్వాడి సెంటర్, కోడ్ నెం. 0714141 సిరిపూడి పంచాయతి నగరం మండలం రోస్టర్ పాయింట్ (బిసి.బి). ల నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడి పి ఓ తెలిపారు. నిర్ణీత నమూనాలో పూర్తి చేసిన ధరఖాస్తులు సంబందిత ధ్రువపత్రముల నకళ్ళతో సహా ది.27.06.2025 నుండి 05.07.2025 సాయంత్రం 5.30 ల లోపుగా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పదకము,రేపల్లె వారి కార్యాలయం నందు స్వయముగా అందచేయవలెను అని సూచించారు.గడువు తేది తదుపరి వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవు అర్హత లేని వారి ధరఖాస్తులు తిరస్కరించబడతాయి అని తెలిపారు.ఈ యొక్క నోటిఫికేషన్ ను సవరించుటకు లేదా రద్దు చేయుటకు క్రింద సంతకం చేసిన అధికారి వారికీ పూర్తి అధికారం కలదని తెలిపారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: యువత ఉజ్వల భవిషత్ కోసం డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని తహశీల్దార్ సుందరమ్మ అన్నారు.కర్లపాలెం జడ్పి హైస్కూలు నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు,ఎం ఈ ఓ విజయశ్రీ ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ,కార్యదర్శి సునీత,మహిళా కానిస్టేబుల్ సౌందర్య ,వెల్ఫేర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు అందరు చిత్త శుద్దితో పనిచేయడం వల్ల మండలం, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని డి ఎల్ డి ఓ సి హెచ్ విజయలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ,పి4 బంగారు కుటుం బాలు, మహిళలకు జీవనోపాధులు కల్పించి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడంపై చర్చించారు.ఈ కార్యక్రమ ంలో ఈ ఓ పి ఆర్ డి ఐనంపూడి శ్రీనివాసరావు, సూపరిం టెండెంట్ రజని,ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, ఏ పి ఓ శ్యామ్, విద్యుత్ ఏఈ బాష,ఏ ఓ సుమంత్ కుమార్ ,డి ఎల్ డి ఓ సీసీ యశ్వంత్ ,కార్యదర్శులు ,ఐసీడీస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.


## 9న జరుగే సమ్మెను జయప్రదం చేయండి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్స్ యూనియన్ గిద్దలూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఈరోజు స్థానిక విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపంలో జి విశ్రాంతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి గారు పాల్గొని మాట్లాడుతూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో జిల్లాలో ఉన్న ఆశా వర్కర్స్ అందరు కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అందులో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు రావడంతో కార్మికుల హక్కులను హరించి పెట్టుబడిదారులకు బానిసలుగా చేసే విధంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల అందరిని కూడా కార్మికులు గా గుర్తించాలని, ప్రతి ఒక్కరికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటమీ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు స్కీం వర్కర్లకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య ఎస్కే అన్వర్ డి తామస్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నూర్జహాన్, సరోజ, వి సంతోషి, జైనాబి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సిద్ధార్థకు పురస్కారం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం పేరలి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ పాతురు సిద్దార్ధ కు రెడ్ క్రాస్ ఉత్తమ పురస్కారం దక్కింది.బాపట్ల కలెక్టర్ కార్యాలయం లో జరిగిన రెడ్ క్రాస్ అప్రిసియేషన్ సర్టిఫికెట్ కార్యక్రమం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వెంకట మురళి అధ్యక్షతన జరిగింది. డాక్టర్ సిద్దార్ధ కోవిడ్ విపత్కర పరిస్థితిలో చేసిన సేవలకు, ప్రజలలో కి ఆయుష్ వైద్యం తీసుకెళ్ళుటకు చేసిన కృషికి ప్రతిఫలంగా రెడ్ క్రాస్ పూరస్కార సర్టిఫికెట్, మెమేంటో ను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ భట్టు డాక్టర్ సిద్దార్ధ ను అభినందించారు. కార్యక్రంలో జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు, పాల్గొన్నారు.




## వెలుగు ఏపిఎంగా ఆర్.చిన్నయ్య బాధ్యతలు



పిట్టలవానీపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏపి ఎంగా ఆర్ చిన్నయ్య గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీ పై పిట్టలవానిపాలెం మండలానికి నియమితులయ్యారు. పూర్వపు ఏపిఎం సంతోష్ అమృతలూరు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సహ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# మోడీ సారథ్యంలో భారత్ అభివృద్ధి: బిజెపి నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పరి పాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు సెగ్గమ్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో రా చర్ల కాసులు పోలింగ్ బూత్ 186 అధ్యక్షులు, కె చంద్ర మోహన్ 187 బూత్‌లలో కేంద్ర ప్రభుత్వము ప్రజా అభివృద్ధి పథకాల కరపత్రాల ను ఇంటి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు పాల్గొనగా, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా సమయము నుండి ఇప్పటివరకు పెద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం,జల జీవన్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధ మైన త్రాగునీరు అందిస్తుందని, పేద ప్రజలకు తక్కువ ధరకు మెడిసిన్ జన ఔషధ కేంద్రాల ఏర్పాటుచేసిందని, ప్రతి పేద కుటుంబం స్వంత ఇల్లు కల నెరవేరడానికి పీఏం ఆవాస యోజన ద్వారా గృహాలు మంజూరు కు 150000 ఇస్తుంది అని, ఆయుష్ మాన్ భారత్ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తుంది. కరోనా సమయంలో ప్రతి పౌరునికి ఉచితంగా వ్యాక్సిన్ అందించి ప్రజల కు ఉపయోగపడిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏస్ సి మోర్చ ప్రధానకార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, సీనియర్ నాయకులు కె.చంద్రమోహన్, పీరయ్య, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెరిట్ విద్యార్థికి నగదు బహుమతి అందజేత

పొదిలి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని తాహెరాను గురువారం లాల్ ఫౌండేషన్ అధినేత అలీ హాజీర్ అభినందించారు. అనంతరం రూ.5000 నగదు బహుమతిని పొదిలి విద్యుత్ శాఖ ఏ డి హరిబాబు ద్వారా తహెరా కి అందించారు. తహేర భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్‌లు బోనం శ్రీనివాసరెడ్డి, కుమార్, లాల్ ఫౌండేషన్ ప్రతినిధి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీలి

**నాయకత్వ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి: సిఐ నాగభూషణం**

**కె.అశ్రీత్ రాంసేయ్ ఎస్‌పిఎల్‌గా, మహాలక్ష్మి ఏఎస్పీఎల్‌గా ప్రమాణ స్వీకారం**



చీరాల మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండవ పట్టణ సీఐ నాగభూషణం, గౌరవ అతిథిగా ఎస్సై హరిబాబు హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జీవీఆర్ నేతృత్వంలో, కరస్పాండెంట్ సిస్టర్ ట్రిసా పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో, విద్యా సంవత్సరానికి ఎన్నికైన పీపుల్ లీడర్ (ఎస్‌పిఎల్) కె. అశ్రీత్ రాంసేయ్, అసిస్టెంట్ ఎస్‌పిఎల్‌గా మహాలక్ష్మి, నాలుగు గ్రూపుల కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ నాగభూషణం మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం గౌరవం కాదు, అది ఒక బాధ్యత. ఎన్నికైన విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవా దృక్పథంతో సహ విద్యార్థు లకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎస్సై హరిబాబు మాట్లాడుతూ, విద్యార్థులు స్నేహపూరిత వాతావరణంలో విద్యను అభ్యసించి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా హౌస్ లీడర్లు, అసిస్టెంట్ లీడర్లు, డిసిప్లిన్ ఇన్‌ఛార్జులు, కల్చరల్ మరియు స్పోర్ట్స్ కాప్టెన్లకు బ్యాడ్జులు, పతాకాలు అందజేసి సత్కరించారు. వారు స్కూల్ గౌరవాన్ని కాపాడతా మని ప్రతిజ్ఞ చేశారు. స్కూల్ బ్యాండ్ ధ్వనులతో వేడుక మరింత ఉత్సాహంగా సాగింది. కార్యక్ర మంలో సాంస్కృతిక ప్రదర్శనలు, గీతాలాపన, నృత్యాలతో విద్యార్థులు మోహించగా, అనంతరం యాంటీ డ్రగ్స్ డే సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ వేడుక ఉపయుక్తంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## బాల్యవివాహాలు అరికట్టడం అందరి బాధ్యత



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం గవినివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తోటవారిపాలెం ఐసీడియస్ సెక్టార్ పరిధిలోని కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాల్యవివాహం అనేది చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలందరూ బాధ్యతను కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడమే అజెండాగా పెట్టుకొని కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతులు సాగు పత్రాలు తీసుకోవాలి: తహశీల్దార్



సిఎస్ పురం,మేజర్‌న్యూస్:భూములను కౌలుకు తీసుకుని సాగుచేస్తున్న రైతులు తప్పనిసరిగా పంటసాగుహక్కు పత్రాలు తీసుకునేలా రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబుతో కలిసి తహశీల్దార్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ హుస్సేన్,డిటి పి.వెంకటేశ్వర్లు,ఏవో మధుబాబు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, ఎఇఓ శ్రీనివాసులు,గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ,ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## కనిగిరి నుంచి అరుణాచలం ప్రత్యేక బస్సు



కనిగిరి, మేజర్‌న్యూస్:కనిగిరి డిపో నందు గత రెండు సంవత్సరాల నుండి ప్రతి నెల పౌర్ణమి రోజులలో అరుణాచలానికి సూపర్ లగ్జరీ స్పెషల్ బస్ నడపబడుతున్నదని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. జూలై నెలలో 8వ తేదిన రాత్రి కనిగిరి లో బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి, అరుణాచలం, తిరుత్తిని క్షేత్రాలను దర్శించుకొని 10 తేది రాత్రికి కనిగిరి కి చేరునని రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించబడిం దని అన్నారు. ఒక్కొక్కరికి ఛార్జి 2200 రూపాయలు అని తెలిపారు.




## మాదకద్రవ్యాలను వ్యతిరేకిస్తూ విద్యార్థుల ర్యాలీ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజంలో మాదకదవ్యాల వినియోగం తో యువత శక్తి నిర్వీర్యం అవుతుందని మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను విద్యార్థులకు ప్రజలకు అవగాహన నిమిత్తం భారీ ర్యాలీని అధికారులు నిర్వహించారు. అనంతరం సంతమాగులూరు బస్టేషన్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి విద్యార్థులు నినాదాలు చేశారు ఈ సదస్సులో సంత మాగులూరు సీఐ వెంకటరావు ఎస్సై ఎం పట్టాభి రామయ్య బల్లికురవ ఎస్సై నాగరాజు ఎంపీపీ ఎలమంద ఎండిఓ జ్యోతిర్మయి డిటి రాఘవరావు వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కుందుర్రులో పట్టపగలు చోరీ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలం లోని కుందుర్రు గ్రామంలో మంగళవారం పట్టపగలు చోరీ జరిగినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు కుందుర్రు గ్రామానికి చెందిన గురవమ్మ లింగయ్య దంపతులు ఉదయం పొలం పని నిమిత్తం పొలానికి వెళ్లి సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి తిరిగి రాగా అప్పటికే చోరీ జరిగినట్లు గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు నాలుగు గ్రాముల బంగారం 20వేల రూపాయలు నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై పట్టాభి రామయ్య క్లూస్ టీం తో వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పిజిఈసెట్‌లో విద్యార్థిని ఉమామహేశ్వరికి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి చేనేత కుటుంబానికి చెందిన డాక్టర్. ఆకురాతి రంగారావు కుమార్తె ఏ.ఉమా మహేశ్వరి పీజీఈసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, ఆల్ ఇండియా స్థాయిలో 932సాధించారు. గుంటూరులోని చలపతి ఫార్మసీ కాలేజీలో ఏ.ఉమా మహేశ్వరి బి ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించిన ఏ. ఉమామహేశ్వరి చలపతి ఫార్మసీ కళాశాలవిద్యాసంస్థలఅధినేత వైవి ఆంజనేయులు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపి, నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరి విలేకరులతో మాట్లాడుతూ తనకు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు రావడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల గైడ్ లైన్స్‌తో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించానని ఆనందం వ్యక్తం చేశారు.

## 30న మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ఈనెల 30వతేది సోమవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరుగునని ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. ఈసమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా రావాలని ఎంపిడిఓ అన్నారు.అదేవిధంగా మండలానికి అన్నిశాఖల అధికారులు శాఖాపరమైన సమాచారం తీసుకుని సమావేశానికి హాజరు కావాలని అంతేకాకుండా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు గురించి తప్పనిసరిగా అధికారులు సమావేశంలో వివరించాలని ఎంపిడిఓ తెలిపారు.

సూర్య
www.suryaa.com



## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**పెండింగ్ కేసుల్లో పురోగతి పెంచాలి**

**బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి**

**నేర సమీక్షలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులకు ఆదేశం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంకిత భావంతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా దర్యాప్తులో ఉన్న హత్య, ఫోక్సో, రేప్ కేసులు, ప్రాపర్టీ నేరాలు, మిస్సింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుపై సిసిటిఎన్ఎస్ ద్వారా సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల నమోదు, నిందితుల అరెస్టు, విచారణ, ఛార్జీషీటు దాఖలు, పెండింగ్ కేసులు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా కృషి చేయాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి, మహిళా సంబంధిత నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయం లోపల బాధితులకు న్యాయం అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పోక్సో, రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని ఆదేశించారు. స్కూల్లు, కాలేజీలలో అవేర్నెస్ క్యాంపులు నిర్వహించాలని, పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్‌టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో డిఎస్పిలు లక్ష్మీనారాయణ, నాగరాజు, రమణ కుమార్, డిసిఆర్బి సిఐ దేవప్రభాకర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి

**జీతాలు ఇవ్వడం లేదు, ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు**

**సిడాప్, స్కిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు ఆవేదన**





ఒంగోలు, మేజర్‌న్యూస్: సిడాప్, స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న సిబ్బంది జాబ్స్ కో ఆర్డినేటర్లుకి అప్కాస్ నియమనిబంధనల ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని, అలాగే అప్కాస్‌లో ఉండడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా వర్తించుట లేదని సీడాప్ సంస్థలో పని చేస్తున్న జాబ్స్ కో ఆర్డినేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ గత మూడు రోజులుగా సీడాప్ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుని సదరు సీఈఓకి, సీడాప్ చైర్మన్‌కి విన్నవించుకున్నప్పటికీ మాకు ఇంతవరకూ న్యాయం జరగలేదని తెలియచేశారు. 19ఏళ్ళుగా ఇదేసంస్థలో పనిచేస్తున్న మాకు ప్రస్తుతం కేవలం 12000 మాత్రమే జీతంగా ఇస్తున్నారని, ఇందులోనే మా ప్రయాణ ఖర్చులు, మొబైల్ అలవెన్సు కలిపి ఇస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ జీతంతో కుటుంబాన్ని పోషించడం చాలా కష్టంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయంచేయాలని సీడాప్ సిబ్బంది వేడుకుంటున్నారు.





# కార్యకర్తల కష్టాన్ని మరవను

**పార్టీ కోసం కష్టపడిన వారందరికి పదవులు**

**రాబోయే రోజుల్లో టిడిపి బలోపేతానికి కృషి చేయాలి**

**వైసిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి**

**ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు దిశా నిర్ధేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు వస్తాయని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని ఒంగోలు శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం పరిశీలకులు అధ్యక్షతన ఒంగోలు నగర కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు ఎన్నిక ప్రక్రియ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలన్నారు. పార్టీ కోసం గత వైసీపీ ప్రభుత్వంలో పోరాడిన వారికి పార్టీ కోసం కష్టపడిన వారందరికీ కమిటీల్లో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో అనాదికారంలో పార్టీకోసం కష్టపడ్డవారికి ఎక్కువ మందికి ప్రభుత్వ పదవలు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. వైసిపి వారు అప్పుడే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, మనందరం వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే అన్నమాటకు కట్టుబడి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పెంక్షన్లో ఒకసారిగా మూడు వేల నుంచి 4 వేలకు పెంచామని, కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల అమలు చేశాము. ఈ మధ్యనే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ రూరూ.13వేలు ప్రతి సంవత్సరం అందజేస్తున్నామన్నారు. దీంతో గ్రామాల్లో వార్డుల్లో మహిళలు తమ హర్షతిరేకం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, త్వరలో అన్నదాత సుఖీబవ కింద రైతులకు సంవత్సరానికి రూ.20,000లు వారి ఎకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే తెలుగుదేశం ప్రభుత్వం గాడిలో పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకలు వి.సుబ్రహ్మణ్యం, దాసరి రాజా మాస్టర్, మోడీ వెంకటేశ్వర్లు, కాకర్ల కోటయ్య, రాపర్ల జగ్గారావు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ పనుల పురోగతిని పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: అద్దంకి ప్రాంతాల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపే 22.65 కోట్ల నిధులతో చేపట్టిన 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు కూడా ఆమె పరిశీలించారు. తాళ్లూరు మండల రైతులుకు మెరిగైన విద్యుత్ అందించుట కోసం తురకపాలెం గ్రామానికి సంబంధించి 70లక్షలతో ట్రాన్స్ఫార్మర్‌ను మరియు లక్కవరం గ్రామానికి 70లక్షలతో ట్రాన్స్ఫార్మర్ శాంక్షన్ చేపించటం జరిగింది. కురిచేడు మండలం, కల్లూరు గ్రామంలో త్వరలో 4 కోట్లతో నూతన సబ్‌స్టేషన్‌కు శంఖస్థాపన చేయబోతున్నామని అన్నారు. మన అభివృద్ధి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లటమే మన ధ్యేయమన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి జిల్లా మంత్రులు స్వామి, గొట్టిపాటి రవికుమార్‌ల సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళ్లేందుకు నావంతు నిరంతర ప్రయత్నమని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు, దొనకొండలో వలసలు నివారించేందుకు, దొనకొండ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి, దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం, మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్న దర్శిని సుందరంగా తీర్చిదిద్దడం, దర్శి పల్లెల్లో వెలుగులు నింపడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాధాన అంశాలుగా నా ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఏ ఈ సుబ్బారావు, విద్యుత్ శాఖ అధికారులు ఈ ఈ శ్రీనివాసరావు, డి ఈ కృష్ణ రెడ్డి, ఏ డి రవికుమార్, ఏ ఈ రామకృష్ణ రెడ్డి, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు మేదగం వెంకటేశ్వర రెడ్డి, మండలం లోని టిడిపి సీనియర్ నాయకులు, శివరామ పురం గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



పంగులూరు, మేజర్‌న్యూస్: నేటి బాలలే రేపటి పౌరులని, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు విద్యార్థులు ముందుకు నడవాలని అద్దంకి రూలర్ సిఐ మల్లికార్జున్ రావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జై పంగులూరు ఎస్సై వినోద్ బాబు ఆధ్వర్యంలో ముప్పవరం పాటిబండ్ల శ్రీమన్నారాయణ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ఇబ్బందులు నష్టాలు గురించి వివరించారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాల వైపు మొక్కుచూపకూడదని ఎస్సై వినోద్ బాబు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముప్పవరం గ్రామానికి సంబంధించిన రెవెన్యూ అధికారులు ఆరోగ్యశాఖ అధికారులు ముప్పవరం గ్రామ ప్రజలతో కలిసి ప్రాణంగారం పోలీసు వారు భారీ ర్యాలీని నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల వచ్చే ఇబ్బందులు వాటి నివారణకు గురించి ర్యాలీలో మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి ప్రసాదు, ఆరోగ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వడ్లమానికి అభినందనలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి నాయకులు, ప్రముఖ వ్యాపారి, కళాకారుడు వడ్లమాని నారాయణాచారి జిల్లావిశ్వబ్రాహ్మణుల సంఘం ఉపాధ్యక్షుడుగా నియమితులైన సందర్భంగా మండలానికి చెందిన పలువురు నాయకులు అభిమానులు అభినందనలు తెలిపారు. ఇటీవల అద్దంకిలో జరిగిన విశ్వబ్రాహ్మణ ప్రతినిధుల సమావేశంలో సంఘం జిల్లాఉపాధ్యక్షుడుగా వడ్లమాని నారాయణాచారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో అందరికి సుపరిచితుడై రాజకీయంగా టిడిపి నాయకునిగా పార్టీఅభివృద్ధికి కృషిచేస్తూ కళాకారునిగా జానపద పౌరాణిక పాత్రలు వేసి పామూరు,సిఎస్ పురం మండలాల్లో విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేస్తూ గుర్తింపు పొందిన వడ్లమాని నారాయణాచారి జిల్లావిశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడుగా విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేయాలని పలువురు తెలిపి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# రక్తహీనత తగ్గించాలంటే మంచి పౌష్టికాహారం కావాలి



రేపల్లె మేజర్‌న్యూస్: రక్తహీనత తగ్గించాలంటే మంచి పౌష్టికాహారం ఉన్న ఆహారం తీసుకోవాలని డీడీఓ కిషోర్ సూచించారు. గురువారం రేపల్లె మండలంలోని విశ్వేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్, హెల్త్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో డీడీఓ కిషోర్ అధ్యక్షత న కన్వర్జెన్స్ వర్క్ షాప్ విత్ ఎ ఎన్ ఎం ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బేబీ నుంచి 5 సంవత్సరాల బాలలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు గురించి గర్భిణి స్త్రీలు ప్రసవం అయిన తరవాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే గర్భిణి గా ఉన్న స్త్రీలు రోజు కి వచ్చి 300 కిలో క్యాలరీలు ఆహారం తీసుకోవాలని బాలింతలు 600 కిలో క్యాలరీలు ఆహారం తీసుకోవాలని చెప్పారు. అలాగే ఎక్కువగా బాలలు పెద్దలు ఎదురుకుంటున్న సమస్య ఏమిటంటే రక్తహీనత అన్నారు ఈ సమస్య పరిష్కారం కోసం భారత దేశం అంత పని చేస్తుంది అని అన్నారు. ఈ రక్తహీనత తగ్గించాలంటే మంచి పౌష్టికాహారం ఉన్న ఆహారం తీసుకోవాలని చెప్పారు. అవి ఏమిటంటే ఖర్జూరం చిక్కి, బెల్లం పల్లీలు ఆకు కూరలు తినాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ యన్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ అలాగే ఈ రోజు బాలలు బాగుంటేనే రేపు దేశం బాగుంటుందని చెప్పారు వారికి అన్ని విధాలుగా ఆరోగ్య పరంగా, చదువు పరమ గా సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. యస్. లక్ష్మి మాట్లాడుతూ బాలలు కు నాలుగు హక్కులు ఉన్నాయని అవి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు. అని చెప్పారు. ఆలాగే బాల్య వివాహం చట్టం 2006 లో వచ్చిందని బాల్య వివాహాలు ఆపలసినన బాధ్యత మన అందరి పై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రత్నా ఏంజెల్, క్రియేట్ లెర్నిన్ సెంటర్ వాలంటీర్లు శశి, కవిత అంగన్వాడి వర్కర్స్ ఏ. ఎన్ .ఏం. ఆశ వర్కర్స్, ఎంపీ హెచ్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.



## పెద అంకమ్మ తల్లి కొలుపులు ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలోని కుంచాల వారి ఇలవేల్పు శ్రీ పేద అంకమ్మ తల్లి కొలుపులు ఘనంగా ప్రారంభించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా సముద్ర



స్నానం,పొలిమేర కుంభం, అమ్మవారిని జలది పెట్టుట, సంబరాలు నిర్వహించారు. ఎట్రావారిపాలెం, కర్లపాలెం, పాతనందయపాలెం, కొత్తనందయపాలెం గ్రామాలలోని కుంచాల ఇంటి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుంచాల వెంకట శివనాగిరెడ్డి, కె. పెదనాగిరెడ్డి, కె. యానాది, రత్నారెడ్డి, నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ శిరీష



చీరాల, మేజర్‌న్యూస్: టిబి ముక్తి భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం లో భాగంగా గురువారం పట్టణంలోని మరియమ్మ పేట పీహెచ్సీ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష హాజరై మాట్లాడారు. పిహెచ్సిసి పరిధిలో ఉన్న స్లమ్ ఏరియాస్ లోని 60 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహ వ్యాధిగ్రస్తులు, గతంలో టీబీ మందులు వాడిన వారి ఇంటిలో వారికి, దీర్ఘకాలంగా వ్యాధులకు మందులు మింగేవారు తప్పకుండా టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు వారికి అవగాహన కల్పించి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ, హెల్త్ సూపర్వైజర్ బేబమ్మ, ఏఎన్ఎం. కళ్యాణి, శీలమ్మ, ఆశా కార్యకర్తలు బ్యూలా, జ్యోతి, పద్మ, మనో రంజితం, షాహినా, దీవెన కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ,కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. కనిగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్, మత్తు పానీయాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. డ్రగ్స్ మత్తులో యువత నేడు అనేక నేరాలు చేస్తున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 14405 కు తెలియజేయాలన్నారు. అనంతరం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఇచ్చిన మొక్కలను కళాశాల ఆవరణలో నాటరు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాసీం పీరా, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి. రామరాజు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి రాష్ట్ర చైర్మన్ కుమ్మరి కుంట సురేష్,గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లాలో 18,822 మందికి సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఏ ఒక్కరికి నమోదు కాలేదని తెలియజేశారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. స్థానిక ఎస్టి బాలుర వసతి గృహము నందు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఆదేశాల మేరకు షెడ్యూల్ ట్రైబ్స్ కులాల వారికి 40 సంవత్సరాల లోపు ఉన్న 18822 మందికి సిహెచ్ ఓలు, ఎంఎల్ హెచ్పి, ఏఎన్ ఎంల ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని ఎవరికి కూడా వ్యాధి నిర్ధారణ కాలేదని తెలిపారు. ఈ వ్యాధి వారసత్వంగా రుగ్మతలలో వస్తుందన్నారు. వ్యాధి వచ్చిన వారికి రక్త కణాల సంఖ్య తగ్గడం, శరీరము కళ్ళు పసుపు రంగులోకి మారటం తీవ్రమైన కీళ్ల నొప్పులు శ్వాస కోస వ్యాధులు కలుగు తాయి అన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వారు ఎవరైనా వైద్య పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకుంటే ఉపశమనం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం మనోజ్ ప్రద్యోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలు అనుషకు పురస్కారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 2025 సంవత్సరంలో నిజాంపట్నం, పివి పాలెం, సామూహిక వైద్యశాలలో వైద్యసేవలందించిన గర్భిణీ, పత్రూతి వైద్య అధికారిని దాసరి అనూష కు గురువారం బాపట్ల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదగా బెస్ట్ ఎంప్లాయ్ విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు వచ్చినందుకు డాక్టర్ అనూషను నిజాంపట్నం సామూహిక వైద్యశాల తోటి వైద్యులు చిన్న గురువుల మరియు డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యం నివారణకు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు విరివిగా నాటలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఎన్ రామలక్ష్మి సూచించారు. గురువారం రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పర్యావరణం పై పట్టణ ప్రజలకు అవగాహన కలిగించేందుకు ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరము చేయుచున్న విధంగా ఈ ఏడాది కూడా మొక్కలు నాటేందుకు ప్రజలకు అవగాహన కలిగించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. రహదారుల వెంట నాటే మొక్కలు రక్షణకు దాతల సహకారంతో ట్రీగార్డ్ లను ఏర్పాటుకు తన వంతు కృషి చేయగలనని మున్సిపల్ కమిషనర్ సంబధిత అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేద్దామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు, బి.వి. మోహన రావు, జి. సాంబశివ రావు, కొడాలి ఆనంద రావు, ఏం. నాంచారయ్య,ఎన్ సాయి శ్రీ సాయి కృష్ణమాచార్యులు, శ్రీ షేక్ బషీర్ అహ్మద్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో యువత ఆరోగ్యం సర్వనాశనం



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. రేపల్లె సిడిపిఓ ఎం. సుచిత్ర మాట్లాడుతూ మత్తుపదార్థాలకు యువత మొగ్గుచూపుతూ తమ ఆరోగ్యాలు సర్వనాశనం చేసుకుంటున్నారని, ఫలితంగా మానసిక వత్తికి గురై తమను తామే నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చెడు అలవాట్లకు లోనుకాకుండా దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తొలుత మత్తులో జగత్తు, జీవితం చిత్తు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఇంటర్మీడియెట్ కళాశాల ప్రిన్సిపల్ నాయుడు రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సిహెచ్ హిమబిందు, టి. రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్ధాలు కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎ. ఎస్. ఐ హనుమంతరావు కోరారు. ఏఅంతర్జాతీయ మాదక ద్రావ్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముండ్లమూరులో గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి ఎన్. టి. ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరావు మాట్లాడుతూ డ్రగ్స్ జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌తో కుటుంబం మొత్తం నాశనం అవుతుందని అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రోష్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన



తాళ్ళురు, మేజర్‌న్యూస్: రండి.. కలసి కట్టుగా పనిచేద్దాం . డ్రగ్స్ మహమ్మరిని అంతం చేద్దాం. నషా ముక్త్ భారత్ అభియాన్, అనే నినాదంతో తాళ్ళూరు గ్రామంలో అవగాహన కల్పిస్తూ తాళ్ళూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ . మోహన్ రావు , హెడ్ కానిస్టేబుల్ ఎం రమేష్, కానిస్టేబుల్ టి. సాంబశివ, డి . బ్రహ్మ నాయుడు, జి. వాసు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు ఉద్యమాలకు ప్రేరణ స్వామి సహజానంద సరస్వతి: కె.వి.వి.ప్రసాద్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న అనేక రైతు ఉద్యమాలకి ప్రేరణ స్వామీ సహజనంద సరస్వతి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. సహజనంద సరస్వతి వర్ధంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముందుగా రైతు సంఘ నాయకులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు డి శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వామి సహజనంద సరస్వతి అన్నారు. అయన అనేక రైతు ఉద్యమాలకు అఖిల భారతః కిసాన్ సభ ద్వారా అనేక ఉద్యమాలకు అంకురార్పణ చేయడం జరిగింది. సరస్వతి స్వామి సహజానంద సరస్వతి 1883 లో ఉత్తర ప్రదేశ్ లోని గాజీపూర్ లో జన్మించాడు. జన్మ స్థలం ఉత్తరపదేశ్ అయిన అయన బీహార్ రాష్ట్రంలో తన ఉద్యమ జీవితం కొనసాగించారు. బ్రిటిష్ పరిపాలన కాలంలో రైతుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారు. రైతు సమస్యలపై బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాది రాష్ట్రలలో రైతులను సమీకరించి రైతు ఉద్యమాలు నడిపించారు. ఆశ్రమల ద్వారా రైతులకు పేదలకు అనేక సేవలను అందించా రు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు నిచ్చారు. స్వామి సహజనంద సరస్వతి ఆశయాలకు అనుగుణగా రైతు సంఘ సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు. జులై 9 న జరుగు సమ్మెలు, హారతాళ్ళు రైతులను, ప్రజలను సమీకరించి సమ్మెను జయప్రదం చేయాలనీ అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున,రైతు సంఘం నియోజకవర్గం సహాయ కార్యదర్శి సాంబశివరావు, పట్టణ కార్యదర్శి ఖాసీం, పవన్ కుమార్, మల్లికార్జున, ముసలయ్య,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని ఎంఈఓ 2 శేషు గోపాలం అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కోస్ట్ గార్డు మరియు మెరైన్ శాఖల ఆధ్వర్యంలో నిజాంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ ను నివారిద్దాం సమాసమా జాన్ని నిర్మిద్దాం అని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఆరోగ్య కరమైన జీవితం పొందాలంటే డ్రగ్స్ నివారిద్దామన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో భాగస్వామ్యలవుదాం అని తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి, డ్రగ్స్, వంటి మత్తుపదార్థులకు దూరంగా ఉందాం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో మనమందరం భాగస్వామ్యలం అవుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ ఆవుల వెంకట సురేష్ కుమార్, ఎస్సై శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను పనికి కాకుండా బడికి పంపాలి: ఎంఈఓ



చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని మువ్వావారిపాలెం పంచాయితీ పరిధిలోని మూడు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికి ఏస్.సి. కాలనీలోని పాఠశాలలో గ్రామానికి చెందిన అప్పనబోయిన శ్రీనివాసరావు బ్యాగులు, నోటుబుక్స్, ఇతర విద్యా సామగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో టి. డివిల్‌నరసింహారావు,కె.శివాజీ లు పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరిని పనికి కాకుండా బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు, గ్రామ సర్పంచ్ బొడ్డు రవి,బొడ్డు కోటేశ్వరరావు, పూసపాటి వెంకటరావులు మాట్లాడుతూ అప్పనబోయిన శ్రీనివాసరావు పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేసీ ఇటువంటి సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 3 పాఠశాలల ఉపాధ్యాయులు పర్వతం భాష్కర్, పులిమి రమణయ్య, శంకరరెడ్డి, విద్యాకమిటి చైర్మన్ బక్కా సుధీర్, కుంచాల రాంబాబు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణ అవగాహన ర్యాలీ



బిచిన్నగంజాం, మేజర్‌న్యూస్: యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని దేశంలో పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంకోల్లు సిఐ రమణయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దీనోత్సవం సందర్భంగా మండల ఎస్సై ఎస్.రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మాదకద్రవ్యాల నియంత్రణ, రవాణా పై అవగాహన ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఇ కార్యక్రమనికి ఇంకోల్లు సర్కిల్ సిఐ రమణయ్య హాజరైయ్యారు. ఇ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం,రవాణా పై ప్రత్యేక నిఘా వుంచినట్లు తెలిపారు. ఇ కార్యక్రమంలో సిఐ రమణయ్య, ఎస్సై ఎస్.రమేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించి అన్ని రంగాల్లో రాణించాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగానికి సంబంధించిన శారీరక, మానసిక,సామాజిక ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత జీవితమే కాదు, కుటుంబం,సమాజం మొత్తం నాశనం అవుతుందని చెప్పారు. యువత మత్తు వలలో పడకూడదన్నారు. డ్రగ్స్ నో చెప్పండి. జీవితాన్ని నిలబెట్టండి, మాదకద్రవ్యాలు మానవాళికి ముప్పు అని వివరించారు. విద్యార్థుల్లో మానసిక బలాన్ని పెంపొందించేందుకు. ఆరోగ్యంగా ఉండేందుకు సరైన మార్గాలను చూపించాల్సిన అవసరముందని అన్నారు. యువత చదువు,క్రీడలు, సృజనాత్మకత వైపు దృష్టి సారించాలన్నారు. ఇలాంటి అవగాహనతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల ముప్పు నుండి సమాజాన్ని రక్షించాలంటే అందరి భాగస్వామ్యం అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలి: ఎంఈఓ



సిఎస్ పురం,మేజర్ న్యూస్: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యావసతుల కల్పన విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను గ్రామాల్లో ప్రజలకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుసంఖ్య పెంచాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివిలను ఎంఇఓ సందర్శించారు. ఈసందర్భంగా గ్రామాల్లో పియంసి ప్రతినిధుల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు నూరుశాతం పెంచాలని జూలై 12వతేది వరకు మండల అధికారుల సమన్వయంతో విద్యార్థుల ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉంటున్నట్లు ఎంఇఓ తెలిపారు. ఈసందర్భంగా జూలై 5వతేదిన జరగనున్న పిటియం సమావేశాలకు సన్నద్ధంగా ఉండాలని ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని పిటియం సమావేశాల నాటికి యూనిఫామ్ దుస్తులు ప్రతి విద్యార్థి ధరించేలా చూడాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. అనంతరం కెజిబివి నందు విద్యార్థినులకు విద్యాబోధన పరిశీలించి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం,కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ,సీఆర్పీ సతీష్, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు)మెజర్ న్యూస్: విద్యార్థులు మత్తు కలిగించే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తహసిల్దారు సుశీల తెలియజేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సార్.. మురుగు కాల్వను కాపాడండి


చిన్నగంజాం, మేజర్‌న్యూస్: సారు వంద ఏకారాల పంట భూములు,చెరువుల నుండి రోంపేరుకి మురుగు నీరు పోయే కాలువను ఓ ప్రబుద్ధుడు అక్రమించి నామరూపాలు లేకుండా చేసి మురుగు నీటిని పోకుండా చేస్తున్నాడని అతని కబ్జా నుండి కాలవను రక్షించాలని మున్నంవారిపాలెం చెందిన రైతులు మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావును బుధవారం అర్జీ ఇచ్చి వేడుకున్నారు. గత వందల సంవత్సరాలుగా తమ భూముల నుండి పోతున్న మురుగు నీటి కాలువను నాగులుప్పలపాడుకు చెందిన గోగినేని శ్రీనివాసరావు అక్రమించి తమ రొయ్యల చెరువులో కలిపేసుకున్నడనీ వాపోయారు. సర్వే చేసి మురుగు కాల్వను తిరిగి పునరుద్ధరించాలని తహశీల్దార్ జె.ప్రబకరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఇ కార్యక్రమంలో రైతులు అశోది శ్రీనివాసరెడ్డి, అశోది సూర్యనారాయణ, ఎ.ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులకు అవగాహన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల ,దద్దవాడ గ్రామపంచాయతీలలో గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా ఇచ్చే 50 వేల రూపాయలతో చేపట్టాల్సిన నిర్మాణాలపై మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వెంకట్రావు, స్థానిక డి ఈ ఖదీర్ భాష, ఏ ఈ కృష్ణారెడ్డి తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనంగా 50 వేల రూపాయల సహాయాన్ని అందజేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి ందని ,అందులో భాగంగా కొమరోలు మండలంలో సుమారు 210 మంది లబ్ధిదారులకు అర్హత కలిగి ఉన్నారని, కాబట్టి అర్హత కలిగి ఉన్న ప్రతి లబ్ధిదారుడు వెంటనే వారి నిర్మాణాన్ని పూర్తి చేసినట్లయితే 50 వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీల కోసం ఏర్పాటు చేసిన అదనపు అమౌంటు 50వేల రూపాయలను సద్వినియోగం చేసుకోవడానికి వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టిడిపితోనే ఎస్సీల అభివృద్ధి



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి తోనే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.దర్శి పట్టణంలోని ఎస్సీ కాలనీలో గురు వారం దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారి ఆధ్వర్యంలో 9 కుటుంబాలు దాదాపు 50 మంది వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరి నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రం బాగుండా లని అందరూ ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని ఆర్థికంగా బాగుం డాలనే ధ్యేయం తో కూటమి ప్రభు త్వం పని చేస్తుందని ఆమె అన్నారు. మాది ఏఎంసి డైరెక్టర్ఇత్తడి కోటయ్య కుటుం బం, ఇత్తడి విజయ్ కుటుం బం, ఇత్తడి ఎలీషా కుటుంబం, ఇత్తడి సుధాకర్, కుటుంబం,ఇతడి నరేష్ కుటుంబం,ఇత్తడి మనోజ్ కుటుం బం,వరగాని అబ్రహం కుటుంబం, ఇతడి సుకన్య కుటుంబం,ఇత్తడి ఇస్సాకు కుటుంబాలు మొత్తం దాదా పు 50 మంది వైసీపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరినారు. వారిని కాం డువలు వేసి సాధారంగా టిడిపిలోకి డాక్టర్ లక్ష్మీ ఆహ్వానించారు.ఈ కార్య క్రమం లో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మ న్ దారం నాగవేణి - సుబ్బా రావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ ఇత్తడి సునీత- దీనకర్, దర్శి మండల టిడిపి అధ్యక్షు లు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, క్లస్టర్ మధు, కౌన్సిలర్లు, బాత్ ఇంచార్జి లుఎస్. సి కాలనీలోని టిడిపి నాయకులు, పట్టణం లోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## అటెండెన్స్ క్రమం తప్పకుండా పాటించాలి

పుల్లలచెరువు,మేజర్‌న్యూస్: గురువారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎస్కే మహమ్మద్ ఖాసిం అధ్యక్షతన మండలంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి కాసిం మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఫేసియల్ అటెండెన్స్ను క్రమం తప్పకుండా ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటలలోపు వేయాలని, కొత్తగా చేరిన విద్యార్థులు అందరిని ఆన్లైన్ చేయాలని తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్థులకు కిట్లను అందజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యంఈఓ ఆఫీస్ సిబ్బంది,సిఆర్పిలు పాల్గొన్నారు.అలాగే పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు మోడల్ ప్రైమరీ పాఠశాలను యంఈఓ తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు యంఈఓ పలు సూచనలు చేశారు.

## నేడు పెదపులివర్రు,పల్లెకోన ఫీడర్ల పరిధిలో విద్యుత్తుకు అంతరాయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ కు సంబంధించి పల్లికోన, పెదపులివర్రు గ్రామాల పరిధిలో శుక్రవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ యం శాంతకుమారి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్ స్టే షన్ పరిధిలో చేపట్టనున్న మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం గం 8 ల నుండి మధ్యాహ్నం గం 1 ల వరకు భట్టిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో పల్లికోన ఫీడర్ పరిధిలో, సూరేపల్లి,వేమవరం, కోనేటిపురం, పడమటపాలెం తాతావారి పాలెం,పల్లెకోన,ఆళ్ళమూడి, రాచూరు,జంపని వారి పాలెం, గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడు తుందని, అదేవిధంగా పెద్దపులివర్రు ఫీడర్ పరిధిలో ఓలే రు, కన్నెగంటి వారి పాలెం, గ్రామాలలో కూడా అదే సమ యాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈఅంతరాయన్ని,అసౌకర్యాన్ని ప్రజలు, వినియో గదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించి అన్ని రంగాల్లో రాణించాలంటే మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు.గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహిం చారు.అనంతరం ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగానికి సంబంధించిన శారీరక, మానసిక,సామాజిక ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పిం చారు. మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత జీవితమే కాదు, కుటుంబం,సమాజం మొత్తం నాశనం అవుతుందని చెప్పారు. యువత మత్తు వలలో పడకూడదన్నారు.డ్రగ్స్ నో చెప్పండి.జీవితాన్ని ఓనర్ నిలబెట్టండి, మాదకద్రవ్యాలు మానవాళికి ముప్పు అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కృష్ణారావు, ఎక్సైజ్ కానిస్టేబుళ్ల కోటయ్య రమేష్,తేజ, సివిల్ ఏఎస్సై శ్రీనివాసరావు,వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి,ఆయా పోస్టులకు నోటిఫికేషన్ విడుదల



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని ఖాళీగా ఉన్న అంగన్వాడి, ఆయాల, పోస్టులకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేశామని పల పట్ల సిడిపిఓ అనసూయ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. నిజాంపట్నం మండలం వారిగా ఖాళీలు ప్రజ్ఞం ఎస్టి కలనీ-ఎస్టీ అభ్యర్థి, బొర్రావారిపాలెం పంచాయతీలోని అచ్యుతాపురం బీసీ-బి, చెరుకుపల్లి మండలంలో ఖాళీలు: కనగాల పద్మశాలి పేట-ఓపెన్ కేటగిరి, అప్లికేషన్లు ఈనెల 26 వ తేదీ నుండి జూలై 5వ తేదీ వరకు పల్లపట్ల ఐసిడిఎస్ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని మరిన్ని వివరాలకు కార్యాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు.

## పెట్రోల్ లక్కీ డ్రా విజేతలకు బహుమతులు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: వాహన వినియోగదారుల పట్ల శ్రీ షణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె పరంధామ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నేషనల్ హైవే216 ప్రక్కనే గల భారత్ పెట్రోల్ బంక్ నందు ఏర్పాటుచేసిన లక్కీ డ్రా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత 90 రోజులుగా భారత్ పెట్రోల్ నందు డీజిల్ పెట్రోల్ కొనుగోలు చేసిన వాహన వినియోగదారులకు కూపన్లను అందజేశారు. ఈ కూపన్లలో లక్కీ డ్రా తీసి జిల్లా రవాణా శాఖ అధికారి పరందామరెడ్డి ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా గోనెరాజు ఎల్ఈడి టీవీ ని గెలుపొందిగా రెండో బహుమతిగా బాపట్ల కు చెందిన నక్కల ఎఫ్రాన్ గ్రైండర్ గెలుపొందారు. మూడో బహుమతిగా పెద్ద పులుగు వారి పాలెం కు చెందిన కే శ్రీనివాస్ రెడ్డి మిక్సీని గెలుపొందగా నాలుగో బహుమతిగా ఎట్రా వారి పాలెం గ్రామానికి చెందిన నందిపాటి యువరాజు ఎలక్ట్రికల్ కుక్కర్ ను గెలుపొందారు. అదేవిధంగా ఐదో బహుమతిగా ఎంవి రాజుపాలెం కు చెందిన ఎస్ కోటిరెడ్డి గ్యాస్ స్టవ్ ను గెలుచుకున్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు పెట్రోల్ బంకు నందు 2000 లీటర్లు డీజిల్ కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ప్రత్యేకమైనటువంటి బహుమతిని జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరందామ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావుమండల ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు రాష్ట్ర ఎక్స్ ఆర్మీ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మందపాటి పరమానంద కుమార్ ఆట్ల హరిబాబు రెడ్డి మల్లికార్జునరావు షేక్ అబ్దుల్లా నక్కల శ్రీనివాసరావు పసుపులేటి ఏడుకొండలు పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని మండల తహసీల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన పంట సాగు హక్కుదారుల పత్రాలు సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండల స్థాయిలో గ్రామ రెవిన్యూ అధికారులకు, గ్రామ సహాయకులు తప్పనిసరిగా మండలానికి కేటాయించిన 1325 పంట సాగు హక్కు దారుల పత్రాలు కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించబడినదని తెలిపారు. అందువలన గ్రామ సహాయకులు నిజమైన కౌలు రైతులను గుర్తించి ఆ జాబితాను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేస్తే వారికి గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా పంట సాగు హక్కుదారుల పత్రాలు మంజూరు చేయబడుతుంది తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పంట సాగు హక్కుదారుల పత్రాలు పొందిన రైతులు జాబితాను ఆయా గ్రామాల సర్వీసు బ్యాంకులకు పంపించి వారికి సకాలంలో పంట రుణాలు ఇప్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి శ్రీ వాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దరికి చేరకండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలను విద్యార్థులు దరిచేరనివ్వక దూరంగా ఉండి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తహసీల్దారు మేకా శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎంపీడీవో యస్ వెంకట రమణ,ఆర్ ఐ తన్నీరు అరుణఫణి కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శతకోడు విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని శతకోడు గ్రామానికి చెందిన కర్ల ప్రవీణ్ గుంటూరు జిల్లా తాడికొండ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సియల్ పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తీర్ణత చెంది ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. కె ప్రవీణ్ పదవ తరగతిలో 572మార్కులు రావడంతో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు తెలిపారు. కష్టపడి చదువును ఇష్టపడి చదివితే ఫలితం ఉంటుందన్నారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు కూడా బాగా చదివి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థి నీ పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు అభినందించారు.

## విద్యా సామాగ్రి పంపిణీ చేసిన యశ్వంత్ సొసైటీ




కొమరోలు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రిని స్థానిక ప్రధానోపాధ్యాయురాలు పద్మజ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు మరియు స్థానిక పాఠశాల హిందీ ఉపాధ్యాయులైన మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులతో పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, కాపీ రైటింగ్ నోట్ బుక్కులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రావు, చంద్రమోహన్, శివరాం, ఆదిలక్ష్మి, కృష్ణమూర్తి ,శ్రీనివాసులు, అధ్యాపకేతర సిబ్బంది పకీరయ్య ,అశ్విని లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు

కొల్లూరు, మేజర్‌న్యూస్: అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ పరిధిలోని కొల్లూరు మండలంలో అంగన్ వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి ఎ.లక్ష్మీదేవి తెలిపారు.గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కొల్లూరు మండల పరిధిలోని కొల్లూరు ఎస్సీ ఏరియాలోని 109వ నెంబరు అంగన్వాడీ కేంద్రంలో ఎస్సీ వర్గానికి చెందినవారు,క్రాప గ్రామంలోని 122వ అంగన్వాడీ కేంద్రంలో ఓసి వర్గానికి చెందినవారు,దోనేపూడి గ్రామంలోని 148వ నెంబరు అంగన్వాడీ కేంద్రంలో ఎస్సీ వర్గానికి చెందినవారు హెల్పర్ పోస్ట్ లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకునేవారు పుట్టిన తేదీ,కుల ధృవీకరణ,విద్యార్హత ధ్రువీకరణ పత్రము,నివాస స్థల ధ్రువీకరణ పత్రము,ఆధార్ కార్డ్ తదితర పత్రాలను దరఖాస్తు తో పాటు గెజిటెడ్ అధికారి సంతకంతో కూడిన పత్రాలను అమర్తలూరు ఐసిడిఎస్ కార్యాలయానికి జులై 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అందించాలన్నారు.ఈ ఉద్యోగాలకు మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇతర వివరాలకు అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఆఫీస్ పనివేళల యందు సంప్రదించాలన్నారు.